ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

సైదాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సైదాపూర్, నవంబర్ 8: మండలకేంద్రంలోని సైదాపూర్‌తో పాటు, ఎలబోతారం, రాంచంద్రాపూర్, గొడిశాల, వెన్నంపల్లి, ఎక్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలవారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు కొత్త రాజిరెడ్డి, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, రేగుల సుమలతాఅశోక్, చింత లతాకుమార స్వామి, నాయకులు కంది రవీందర్‌రెడ్డి, కూతురు విద్వాన్‌రెడ్డి, పూసాల అశోక్, దేవేంద్ర, సుంకరి రవి, పైడిపల్లి రవీందర్, పోలోజు రాజు, కోడం సురేశ్, పొడిశెట్టి కొమురయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

లంబాడిపల్లెలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 8: మండలంలోని లంబాడి పల్లె గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు చందబోయిన ఎల్లయ్య, ప్రచార ఇన్‌చార్జి కల్వల రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బండారిపల్లి రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, ఐరెడ్డి అనంతరెడ్డి, చందబోయిన వెంకయ్య, పెసరి మొగిలి, హనుమంత రెడ్డి, రవీందర్ రెడ్డి, నాగరాజు, అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల ప్రార్థనలు

హుస్నాబాద్, నవంబర్ 8 : ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బుధవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేసి సతీశ్‌కుమార్‌ను అల్లా ఆశీర్వదించేలా వేడుకున్నారు. అంతకుముందు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కరపత్రాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, ముస్లిం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జామా మసీదు అధ్యక్షుడు ఎండీ బాషుమియా, ఆలంగీర్ మసీద్ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అయూబ్, ముస్లిం పెద్దలు ఎండీ మన్నన్‌సుదర్ ఖాజీ, ఎమ్మెస్ అలీ, ఎండీ నయీమ్, రుహుల్ అమీన్, మహ్మద్ బారీ, యూసూఫ్ పాల్గొన్నారు.



ప్రార్థన చేస్తున్న ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు

అభివృద్ధి పథంలో నడిపిస్తా

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్
- గౌరవెల్లి నిర్మాణంలో సతీశ్‌కుమార్ కృషి అభినందనీయం
- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

హుస్నాబాద్ : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 8: హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి విజయం సాధిస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హుస్నాబాద్ లోని ఐవోసీ భవనంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ దాఖలు చేసిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో 2014, 2018లో భారీ మెజార్టీతో గెలుపొందానని, సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సహకారంతో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి రోడ్లు, డ్రైనేజీలు, వివిధ భవనాలు, గ్రామాల్లో సౌకర్యాలు కల్పించానని, రాబోయే రోజుల్లో నూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన వేలాది ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

అవగాహన ఉన్న సతీశ్‌కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్ నియోజకవర్గంపై సంపూర్ణ అవగాహన ఉన్న సతీశ్‌కుమార్‌ను ప్రజలు గెలిపించుకోవాలి. సతీశ్‌కుమార్ చేసిన నిరంతర కృషితోనే అరవై ఏండ్లనాటి కల అయిన గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తయింది. తెలంగాణ ఉద్యమంలో కెప్టెన్ లక్ష్మీకాంతారావు కుటుంబం పాత్ర ఎంతో కీలకమైంది. ఆ కుటుంబం నుంచి వచ్చిన సతీశ్‌కుమార్‌కు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నది. గౌరవెల్లి ద్వారా హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు సాగునీరందగా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు మిడ్‌మానేరు ద్వారా, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు దేవాదుల ద్వారా సాగునీరందుతుంది. రాబోయే రోజుల్లో నియోజకవర్గం పాడిపంటలతో కళకళలాడుతుంది. ఎల్కతుర్తి-సిద్దిపేట-మెదక్-నాందేడ్ హైవే నిర్మాణంతో హుస్నాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడంతో పాటు సతీశ్‌కుమార్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలి.

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్,

పదేండ్లలో రాష్ట్రంలో అసాధారణ ప్రగతి

తెలంగాణ రాష్ట్రం గడిచిన పదేండ్లలో అసాధారణ ప్రగతిని సాధించింది. సీఎం కేసీఆర్ విజన్, అనుభవం రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టింది. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ తేవడంతోపాటు పదేండ్లలో ఎంతో ప్రగతిని సాధించిన సీఎం కేసీఆర్‌కే రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుర్చీల కొట్లాట తప్ప అభివృద్ధి ఉండదు. రాష్ట్రంలో బీజేపీ అడ్రస్ గల్లంతయింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారి పెత్తనం మనకు అవసరం లేదు. మన సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకుందాం. హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ఇంకా అభివృద్ధిని సాధించాలంటే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

- ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ మంత్రి

హుస్నాబాద్‌కు తరలిన గులాబీ శ్రేణులు

- బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ ర్యాలీకి హాజరు

హుస్నాబాద్ ర్యాలీలో మహిళా సర్పంచులు, మహిళా నాయకురాళ్లు

సైదాపూర్, నవంబర్ 8: హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. తరలివెళ్లిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్యాక్స్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చిగురుమామిడి నుంచి..

చిగురుమామిడి, నవంబర్ 8: హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గునుకుల పల్లెలో గ్రామాధ్యక్షుడు సన్నీల్ల మల్లేశం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా బయలుదేరారు. చిగురుమామిడి, రేకొండ, సుందరగిరి, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, నవాబుపేట, ముదిమాణిక్యం, రామంచ, ముల్కనూర్ తదితర గ్రామాల నుంచి ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లి ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల్లో సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలే ఆయనను మూడోసారి గెలిపిస్తాయన్నారు. నామినేషన్‌కు తరలిన వారిలో ఎంపీపీ కొత్త వినీత, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జక్కుల రవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, మండల మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, సుందరగిరి ఆలయ చైర్మన్ గందె సంపత్, ఆలయ డైరెక్టర్ బొల్లం వెంకటలక్ష్మి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

హుస్నాబాద్ ర్యాలీలో ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి



సుందరగిరి నుంచి తరలిన ప్రజాప్రతినిధులు, నాయకులు